# పదచదరంగం

*సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ జూన్ 15, 2008.* **కూర్పు : సుశ్రీ.**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | ○ | 5 | 6 | 7 |
| 8 | | | | ○ | 9 | | |
| ○ | | ○ | 10 | 11 | | ○ | |
| 12 | | 13 | ○ | | ○ | 14 | |
| | ○ | 15 | | | 16 | | |
| 17 | 18 | | ○ | 19 | | | ○ |
| 20 | | ○ | 21 | | | | 22 |
| 23 | | ○ | | ○ | 24 | | |

**ఆధారములు**

**అడ్డం:** 1. గురువు. (4)

5. తల్లి. (3)

8. చీకటిలో వెలిగే పురుగు. అస్తవ్యస్తంగా. (4)

9. 'నడ'లో కడ అక్షరము,"అనన్యాశ్చింతయంతోమాం" లో 6, 4 అక్షరములు. (3)

10. రోజు. (3)

12. 'అడుగు' లా ధ్వనించే నీటిపట్టు. దుర్యోధనుడు అవమానపడినది ఇందులో జారి పడడము వలననే. (3)

14. ఏదో మాట్లాడేవారిని అర్థం-'--' లేకుండా మాట్లాడుతున్నారని అనడం మనకు తెలిసినదే. చివర సున్న మాయం. (2)

15. బమ్మెరపోతన భాగవతములో చిరస్మరణీయమైన ఒక ఘట్టము 'మోక్షము'తో ముగుస్తుంది. (6)

17. బాలకృష్ణుని చంపబోయి, తానే ప్రాణములు విడిచిన ఒక రక్కసి. (3)

19. ఔషదము పుచ్చుకొనేటప్పుడు అవసరమైనంత వరకే వాడాలి. '---' ఎక్కువైతే ప్రమాదమే! (2)

20. 'చివర'కి చివరతో మొదలు, 'గమనము'నకు మొదలుతో ముగింపు. (2)

21. బ్రతకలేక '-----' అని సామెత. (5)

23. అమీబాలో ఉండేది ఒకే ఒక '--', పూర్ణానుస్వారముతో ముగింపు. (2)

24. కూతురు. (3)

**నిలువు:** 1. 'రెండు రెళ్ళు నాలుగు' కాదు. ఒక తెలుగు సినిమా పేరులో నాలుగుకు బదులు వచ్చేది. (2)

2. చంద్రగుప్తుని సింహాసనముపై అధిష్టింపజేయుటకు కంకణం కట్టుకున్న ప్రముఖవ్యక్తి. (4)

3. 'మిహిరాచార్యుని'లో 5, 1 అక్షరములు. (2)

4. ఒక రకమైన బావి, 'ఎగుడు' బావి కాదు, --- బావి. తలక్రిందులుగా. (3)

5. కదలనిది. 'జల్లెడ'లో అద్యంతములతో మొదలు.(3)

6. రెండు వస్తువులను పోల్చినపుడు 'దీని కంటే అది --' అంటాం కదా! 'గణనయంత్రం'లో దాగుంది. (2)

7. పెండ్లికి ముందు, పెండ్లికి అంగీకారముద్రవేసే కార్యక్రమము. (5)

11. గుజరాత్ ముఖ్యమంత్రి. (5)

12. మానవ శరీరములోని స్వాధిష్టాన చక్రానికి, అనాహత చక్రానికి మధ్యన గల ఒక చక్రము.(5)

13. 'గుడిసె'కి మొదలు, 'గరిటె'కు మొదలు, 'నటన'కు కడైనా, మొదలైనా కలిస్తే! (3)

14. 'పదార్థమశాశ్వతమై క్షణికమై, దుర్వాసనతో తుదకు నశించు.' అన్న వాక్యములో ప్రతి పదము లోని మొదటి అక్షరముల సముదాయం. (5)

16. 'తమోతాపం' లోని మొదటి అక్షరం చివరికి. (4)

18. 'గురువు, గురువు, లఘువు' ఏ గణం? (3)

21. కంచివెళ్తే దీన్ని ముట్టుకోడం చాలామందికి తెలుసు. అది బంగారుదైనా, వెండిదైనా. (2)

22. హొయలు, లయలు అనే పదాలలోని అక్షరముల ఛేదనము (ఇంటర్సెక్షన్) తలక్రిందులుగా. (2)

*తప్పులు లేకుండా, నిర్ణీత గడువులోపల ముందుగా అందుకున్న సమాధానమునకు బహుమతి ఇవ్వబడును.*